

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 145 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 1 అక్టోబర్ 2025 | వెల : 4/-


# హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా

- కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోంది
- మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోంది
- బాకీ కార్డు అని బీఆర్ఎస్ నాయకులు అంటుంటే జనాలు నవ్వుతున్నారు
- మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్ కే సాధ్యం
- తెలంగాణ మొదలు బీసీ రిజర్వేషన్,లు ఇందుకు ఉదాహరణం
- బీజేపీ, బీఆర్ ఎస్ లు ఒకటేనని కలిసి సంసారం చేస్తున్నాయి
- మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ ఎస్ నాయకులు
- స్థానిక ఎన్నికల్లో 80%శాతంకు పైగా సీట్లు గెలుచుకుంటాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్

మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్ కే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మొదలు బీసీ రిజర్వేషన్,లు ఇందుకు ఉదాహరణంగా ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ అనేది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కమిట్మెంట్ గా మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకటేనని కలిసి సంసారం చేస్తున్నాయని తెలిపారు. అవి రెండు ఒకటై కుట్ర పూరితంగా - మిగతా3లో



## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ

- "మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి.
- ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం
- విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది
- ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది.
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## లోకల్‌లో జనం "హ్యాండ్" ఇస్తారా?

# అండగా నిలబడతారా?

- ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది
- ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది
- కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి



హైదరాబాద్

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై జనాభిప్రాయం తెలిపే ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితి, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపైనే స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పబోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే రెండేళ్లు దాటి పోయింది. ఈ రెండేళ్లలో ఒకే ఒక ఉప ఎన్నిక జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో విజయం సాధించినప్పటికీ అది అధికారంలో ఉన్న పార్టీపై ప్రజలు మొగ్గు చూపారని అనుకోవాలి. కానీ నేడు అలా కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకమని చెప్పాలి. ఎందుకంటే ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను - మిగతా3లో

## తమిళనాట పట్టుకోసం బీజేపీ ఎత్తులు



- విజయ సభలో తొక్కిసలాట నేపథ్యంలో సరికొత్త ప్లాన్
- హేమామాలిని సారథ్యంలో కమిటీ.. కరూర్ లో పర్యటన
- పాత మిత్రులతో కలిసి కొత్త పోరుకు సిద్ధం



## మన మిత్ర దేశాలు ప్రతిసారీ సాంకేతికతను పంచుకోవు

- ఎయిర్ మార్షల్ ఏకే భారతి
- ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు
- మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదు
- భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమం

# ఐఏఎస్‌లపై మంత్రుల గుర్రు



- సీఎంకు కంప్లయింట్
- సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత
- రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి
- మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు.
- ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల తీరు అంటూ..సెక్రటేరియట్‌లో గుసగుసలు మొదలయ్యాయి
- మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట

హైదరాబాద్

అంతా మేమే. అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా.. వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ.. సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన - మిగతా3లో



## గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేట పట్టిండు

- కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది?
- ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది?
- ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది?
- కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది
- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు

సిద్దిపేట

తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు - మిగతా3లో




## 2026 ఫిబ్రవరికి ముందే హెచ్-1బీ వీసాల్లో మార్పులు

- తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు
- 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయి
- హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదు

# తమిళనాట పట్టుకోసం బీజేపీ ఎత్తులు



దేశంలో ఇంతపెద్ద రాష్ట్రాన్ని అయినా జయిస్తున్న భారతీయజనతా పార్టీకి దక్షిణాది మాత్రం కోరుకుడుపడడం లేదు.. ఇటువైపున్న ద్రావిడ రాష్ట్రాలు తమిళనాడు.. కర్ణాటక.. కేరళ.. ఏపీ.. తెలంగాణ.. పాండిచ్చేరి.. ఈ రాష్ట్రాల్లో బీజేపీ ఉనికి అంతంతమాత్రమే.. ఏదో నానా యాతనా పడి..ఏదోలా కర్ణాటకలో ఏదోలా అధికారం దక్కించుకున్నా అది మూన్నాళ్ళ ముచ్చటే అవుతోంది తప్ప మళ్ళా అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం బీజేపీకి సాధ్యం కావడం లేదు. ఇక ప్రాంతీయపార్టీలు ఆలవాలమైన తమినాడులో అయితే దశాబ్దాలుగా పోరుతున్నా బీజేపీ అడుగుకూడా పెట్టేందుకు వీలు చిక్కడంలేదు. అక్కడ ఉంటే అన్నాడీఎంకే.. కూడా డీఎంకే.. ఇక మిగతావన్నీ చిన్నా చితకాపార్టీలు మాత్రమే.. దేశాన్ని 75 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ కూడా తమిళనాట నాడు కరుణానిధి.. నేడు స్టాలిన్ చాటున మనుగడసాగించడమే తప్ప సొంతంగా అక్కడ సాధించిందేమీ లేదు.. ఇక బీజేపీ మాత్రం ఇప్పుడు ఎలాగైనా అక్కడ పాగా వేయాలని తీవ్రంగా తాపత్రయపడుతోంది. ఆ రాష్ట్ర శాసన సభలో 234 సీట్లుండగా అక్కడ 2026 ఏప్రిల్.. మే నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి.. ప్రస్తుతానికి 46 శాతం ఓట్లు సాధించిన స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే 159 సీట్లు సాధించి అధికారంలో ఉంది.. తరువాత 74 సీట్లతో పాళనిస్వామి సారథ్యంలోనే అన్నా డీఎంకే ప్రతిపక్ష పాత్రలో ఉంది.. ఇక ఇక్కడ బీజేపీకి స్థానం తక్కువే.. కానీ ఆశ చావని బీజేపీ నేతలు దింపుడుకల్లం ఆశతో తమిళనాడువైపు చూస్తూనే ఉన్నారు.. ఇదిలా ఉండగానే మొన్న సినిమా నటుడు విజయ్ కరూర్ లో ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ రాజకీయ సభలో తొక్కిసలాట జరిగి 40 మందికి పైగా మరణించగా వందమందికి పైగా గాయపడ్డారు.. ఇది రాజకీయ సభలకు సంబంచింది దేశంలోనే అతి పెద్ద దుర్ఘటనగా చెబుతున్నారు.. అయితే ఈ ప్రమాద సంఘటన తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం ఎంపీ హేమామాలిని సారథ్యంలోని ఎనిమిది మంది ఎంపీలతో ఒక కమిటీని వేసింది. తెలుగుదేశం.. శివ సేన వంటి ఎన్డీయే భాగస్వామ్య పార్టీలకూ ఈ కమిటీలో స్థానం కల్పించిన బీజేపీ అక్కడి పరిస్థితిని అధ్యయనం చేస్తోంది. ఇదిలా ఉండగా విజయ్ సభలో జరిగిన ప్రమాదాన్ని సైతం రాజకీయంగా ఎలా వాడుకోవాలన్నదానిగురించి బీజేపీ యోచన చేస్తోంది. అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుని 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఇరవై స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 2. 62 శాతం ఓట్లు తెచ్చుకుని కేవలం నాలుగు స్థానాల్లోనే గెలిచింది. ఇప్పుడు కూడా బీజేపీకి అన్నా డీఎంకేతో వెళ్లడం మినహా మరో మార్గం లేకుండా పోయింది.. ఈ విజయ్ సభ ప్రమాదాన్ని సైతం బీజేపీ రాజకీయంగా వినియోగించుకునే అవకాశాన్ని అన్వేషిస్తోంది. ప్రాంతీయ పార్టీలు ప్రజలను ఓటర్లుగా వాడుకుని లబ్ధిపొందుతారుతప్ప వారి యోగ క్షేమాలు.. భద్రతా ఏమాత్రం పట్టించుకోవు అనే అంశాన్ని జనంలోకి తీసుకెళ్లే అంశాన్ని పార్టీ పరిశీలిస్తోంది. ఈ ప్రమాదాన్ని సామాజిక అంశంగా మార్చుకుని రాజకీయంగా లబ్ధిపొందడానికి ఉన్న అన్ని అవకాశాలను బీజేపీ వెతుకుతోంది.. ఇకనైనా రాష్ట్రంలో అన్నా డీఎంకేతో కలిసి అధికారంలోకి వస్తుందా చూడాలి..

# 2026 ఫిబ్రవరికి ముందే హెచ్-1బీ వీసాల్లో మార్పులు





**ఇంటర్నెట్‌డెస్క్:** హెచ్-1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హెవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. "2026 నుంచి ఈ ప్రక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయి" అని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.

**వీసాలపై అమెరికా కాంగ్రెస్‌లో మరో బిల్లు..**

హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు.

## 2023లో పెరిగిన సైబర్ నేరాలు.. తగ్గిన హత్యలు: ఎన్‌సీఆర్బీ రిపోర్ట్



న్యూఢిల్లీ: నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో 2023 నేరాల రిపోర్టును రిలీజ్ చేసింది. దేశంలో 2023లో 27,721 మర్డర్ కేసులు నమోదు అయినట్లు ఆ నివేదిక పేర్కొన్నది. 2022తో పోలిస్తే ఇది 2.8 శాతం తక్కువ అని తెలిసింది. అయితే ఎస్టీలపై నేరాలు పెరిగినట్లు ఎన్‌సీఆర్‌బీ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ఏడాదిలో ఎస్టీలపై 28 శాతం నేరాల సంఖ్య పెరిగినట్లు చెప్పింది. ఇక సైబర్ నేరాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2023లో సైబర్ నేరాల సంఖ్య 31.2 శాతం పెరిగినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. ఆ ఏడాది 86,420 సైబర్ నేరాలు నమోదు అయ్యాయి. 2022లో ఆ సంఖ్య 65,893గా ఉంది. 2022లో దేశవ్యాప్తంగా 28,522 మర్డర్ కేసులు నమోదు అయినట్లు ఎన్‌సీఆర్బీ రిపోర్టులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా ఆధారంగా నేరాల రేటును విశ్లేషిస్తారు. దేశంలో జువినైల్ నేరాల సంఖ్య కూడా పెరిగింది. 2023లో దేశవ్యాప్తంగా 31,365 జువినైల్ కేసులు నమోదు అయ్యాయి. 2022తో పోలిస్తే ఆ కేసుల సంఖ్య 2.7 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో జువినైల్ క్రైం అత్యధికంగా ఉన్నది. దేశవ్యాప్తంగా 2022లో 6.9గా ఉన్న జువినైల్ నేరాలు సంఖ్య 2023లో 7.1 శాతానికి పెరిగినట్లు ఎన్‌సీఆర్బీ డేటా పేర్కొన్నది.

# భారత్ విషయంలో ట్రంప్ తప్పు చేస్తున్నారు
# అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు



**వాషింగ్టన్:** రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌తో వ్యవహరిస్తున్న తీరుపై సొంతదేశం నుంచే అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ సైతం ట్రంప్ చర్యలపై మండిపడ్డారు. ఈ విషయంలో రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి.. కేవలం భారత్‌పైనే ఆంక్షలు విధించడాన్ని తప్పుపట్టారు. చైనా, రష్యాను వదిలేసి భారత్‌పై మాత్రమే సుంకాలు విధించటం ఏమిటని ప్రశ్నించారు. ఈ సుంకాలను వాణిజ్యం గురించి కాకుండా వ్యక్తిగత కక్షతో విధిస్తున్నట్లు ఉందన్నారు. సరిగ్గా ఆలోచించకుండా ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని జాన్ బోల్టన్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ కొన్ని లక్ష్యాలతో రెండోసారి అధికారంలోకి వచ్చారని..వాటిని నెరవేర్చుకోవడం కోసం దేనికైనా సిద్ధమైపోతున్నారని ఆరోపించారు. అమెరికా రాజకీయాల్లో ఆయన ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమెరికాలో గతంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదని.. భవిష్యత్తులో మళ్లీ ఈ పరిస్థితులు రావద్దని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# పాఠశాల భవనం కూలి ఒకరు మృతి..
# శిథిలాల కింద చిక్కుకుపోయిన 65 మంది విద్యార్థులు



ఇండోనేసియాలో ప్రమాదం చోటు చేసుకుం ది. నిర్మాణంలో ఉన్న ఓ స్కూల్ బిల్డింగ్ కుప్ప కూలిపోయింది ఈ ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందగా.. 65 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. జావాలోని సిడోర్జో పట్టణంలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలో ఇస్లామిక్ పాఠశాల భవనం నిర్మాణం చేపడుతు న్నారు. అయితే, సోమవారం మధ్యాహ్నం సమయంలో అందులోని విద్యార్థులు ప్రార్థనల కోసం గుమిగూడారు. ఆ సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అప్రమత్తమైన స్థానికు లు అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు రంగంలోకి దిగారు. దాదాపు 70 మందిని స్థానికులు రక్షించారు. సుమా రు 65 మంది దాకా విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులంతా 12 నుంచి 17 ఏండ్ల వయసు గలవారే అని స్థానిక మీడియా నివేదించింది. విషయం తెలియగానే విద్యార్థుల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు.

## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ




**ఇంటర్నెట్‌డెస్క్:** త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు. "మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది. ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి. అందుకోసం రక్షణశాఖ నుంచి సాధ్యమైన మద్దతు లభిస్తుంది. అలాగే చర్చలు ఉండాలి. ఆ చర్చల వేళ నాయకత్వ పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సంస్కరణలు ఎందుకు అవసరమో ప్రతి అడుగులోనూ స్పష్టంచేయాల్సి ఉంటుంది. ప్రతి సంస్కరణ ప్రాధాన్యాన్ని ఉద్యోగి అర్థం చేసుకున్నప్పుడే అది విజయవంతమవుతుంది. ఇతర దేశాల నుంచి ఉత్తమ పద్ధతులను మనం అందిపుచ్చుకోవచ్చు. అదే సమయంలో ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. వాటి ఆధారంగానే పరిష్కారాలు ఉండాలి" అని మంత్రి వెల్లడించారు.

## మన మిత్ర దేశాలు ప్రతిసారీ సాంకేతికతను పంచుకోవు



**ఇంటర్నెట్ డెస్క్:** మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశీయంగా ఆయుధాలు, క్షిపణుల తయారీని ప్రోత్సహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని.. మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదన్నారు. కాబట్టి భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమన్నారు. దీనికోసం దేశంలో పరిశోధనలు, అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏరో టెక్ ఇండియా 2025 కార్యక్రమంలో ప్రసంగించిన భారతి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం స్వదేశీ ఆయుధ తయారీ చాలా తక్కువ మొత్తంలో.. నెమ్మదిగా కొనసాగుతోందని ఎయిర్ మార్షల్ భారతి అన్నారు. ఇలాగేఉంటే భవిష్యత్తులో ఇతర దేశాలతో పోటీపడడం కష్టమవుతుందన్నారు. భవిష్యత్తు యుద్ధాలలో గెలుపొందాలంటే కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాలలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని సాధించాలని.. ఇందుకు భారత్ మరింత దూకుడుగా వ్యవహరించాల్సి ఉందన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత వేగవంతమవ్వాలని సూచించారు. స్వదేశీ ఆయుధాలను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ అది చాలా నెమ్మదిగా జరుగుతుందన్నారు. డ్రోన్లు, మానవరహిత వ్యవస్థలు, ఏఐ సాంకేతిక భవిష్యత్తును శాసిస్తాయని.. రోబోలు మానవులతో కలిసి పోరాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ ఆయుధాల శక్తిని ప్రపంచదేశాలు చూశాయని.. అదేవిధంగా మరిన్ని ఆయుధాల తయారీకి నడుం బిగించాలన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోడాన్ని తగ్గించుకోవాలని సూచించారు. దేశంలో యుద్ధ విమానాలు, ఎయిర్ టు ఎయిర్ క్షిపణులు, స్టాండ్ ఆఫ్ ఆయుధాల కొరత తీవ్రంగా ఉందన్నారు. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలోఉంచుకొని వాటి తయారీకి చర్యలు తీసుకోవాలని.. రక్షణరంగాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పేర్కొన్నారు.

## బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు.. సిర్ ప్రక్రియ విజయవంతమైందన్న ఈసీ



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ఇవాళ రిలీజ్ చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో వెల్లువెత్తిన అభ్యర్థనలకు స్పందించిన ఎన్నికల సంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత ఇవాళ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు చెందిన తేదీలను వెల్లడించే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో.. బీహార్‌కు చెందిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఓటర్ల జాబితా గురించి ఫేస్‌బుక్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రజలు తమ పేర్లను పరిశీలించుకోవచ్చు అని సోషల్ మీడియా పోస్టులో ఎన్నికల సంఘం అధికారి పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఎన్నికల సంఘం భారీగా ఓట్లను తొలగించినట్లు విపక్షాలు విమర్శించి విషయం తెలిసిందే. సుమారు 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు సిర్ ప్రక్రియ ప్రారంభంలో ఈసీ పేర్కొన్నది. సిర్ విధానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. కానీ ఎన్నికల సంఘం మాత్రం ఓటర్లకు చెందిన కొత్త లిస్టును రిలీజ్ చేసింది. బీహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. బీహార్‌లో సిర్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఈసీ అధికారులు ప్రకటించారు. తుది జాబితాకు చెందిన సమాచారం డిజిటల్ రూపంలో కూడా రాజకీయ పార్టీల వద్ద అందుబాటులో ఉంటుందని ఈసీ చెప్పింది. రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ తన ప్రకటనలో పేర్కొన్నది. పాట్నా నుంచి కొత్తగా 1.63 లక్షల ఓటర్లు జత కలిసినట్లు తెలుస్తోంది.

# ఐఏఎస్‌లపై మంత్రుల గుర్రు

-మొదటిపేజీ తరువాయి

బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఏస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ.. అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా.. అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనే హోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని



వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్ని కొర్రీలు పెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది. గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా.. ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నారట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు.. పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

# గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేట పట్టిండు

-మొదటిపేజీ తరువాయి

ఊర్లకు వస్తారు. రేపు సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలి. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



**కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..**

రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదు. పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారు అని అన్నీ అబద్దాలే అన్నాడు. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో సీలింగ్ ఉంది. 54 ఎకరాల కంటే ఎవరికీ ఎక్కువ భూమి ఉండదు. 25 ఎకరాల మీద ఎంతమందికి తెలంగాణలో భూమి ఉంది అని లెక్క తీస్తే మూడు శాతం మాత్రమే ఉన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది అని హరీశ్‌రావు అన్నారు.

**30 క్యాబినెట్‌లైనా 6 గ్యారంటీలకు చట్టబద్ధత లేదు**

200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలి. అంతా మోసం. గాంధీల మాట చెప్పి సంతకాలు పెట్టి బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది**

ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుంది అని హరీశ్‌రావు తెలిపారు.

**ఊరుకో మద్యం దుకాణం పెడతాడట**

యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థికైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష పెట్టి రిజల్ట్ ఇస్తే కాగితాలు పంచి నీ ఖాతాలో వేసుకున్నావు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ కేలండర్ అయింది. 2,00,000 ఉద్యోగాలు భర్తీ లేకుండా పోయినాయి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు..**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎంతెంత బాకీ పడిందో స్పష్టంగా ఈ బాకీ కార్డ్ ద్వారా ప్రజలకు గుర్తు చేయాలి. మార్పు మార్పు అన్నాడు ఏమైనా మార్పు వచ్చిందా. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్ధాలు, నియామకాల విషయంలో అబద్ధాలు, నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చింది. చదువు చెప్పే సార్లకు జీతాలు లేవు. సగం కాలేజీలు మూతపడే విద్యా దానం చేసిండు రేవంత్ రెడ్డి. రెండేళ్లలో ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు ఇవ్వలేదు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**ఆరోగ్యశ్రీ సేవలు బంద్**

ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయినాయి. కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ కూడా పోయలేక పోతున్నాడు రేవంత్ రెడ్డి. పండుగ పూట కనీసం కరెంటు బుగ్గలు పెట్టలేని ప్రభుత్వం ఈ చేతకాని ప్రభుత్వం. గ్యారంటీలకు టాటా చెప్పిండు లంక బిందెలకు వేట పట్టిండు రేవంత్ రెడ్డి. కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. కేసీఆర్ ఉండంగా ఎట్లుండే తెలంగాణ, రేవంత్ రెడ్డి పాలనలో ఎట్లయింది తెలంగాణ అని ప్రజలకు వివరించాలి. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ బాకీ పడ్డాడు రేవంత్ రెడ్డి. కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదు.. ముఖ్యమంత్రి తమిళనాడులో అక్కడి గవర్నమెంట్ పొద్దున్న టిఫిన్ పెడుతుంది అని పొగిడిండు. కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చినంక బంధు పెట్టిండు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కడుపునిండా టిఫిన్ పెట్టిండు కేసీఆర్. నువ్వొచ్చి బంద్ చేసినవ్. గ్రీన్ ఛానల్ పెట్టి హాస్టళ్లకి నిధులు విడుదల చేస్తానన్నావు కనీసం తిండి పెట్టే పరిస్థితి లేదు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

## ఇద్దరు పిల్లలు మించితే అనర్హతే

**వరంగల్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (ఎస్ఈసీ) రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. ఆ తరువాత మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిర్వహించనుంది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,67,03,168 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుష ఓటర్లు 81,65,894.. మహిళా ఓటర్లు 85,36,770, ఇతరులు 504 మంది ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఈ ఎన్నిల్లో ముగ్గురు పిల్లలు కలిగిన వారికి పోటీచేసే అవకాశం లేదు.ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మంది ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుందని ఎదురు చూశారు. అదికాస్త జరగకపోవడంతో.. ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు ఈ నిబంధనను ఎత్తివేసి ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. అయితే, ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీచేసే అవకాశం కల్పిస్తారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. తెలంగాణలో ముగ్గురు పిల్లల నిబంధనలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనలో మార్పులు చేశారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఆ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగినవారు కూడా పోటీచేయొచ్చు. గతేడాది నవంబర్ నెలలో.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నాసరే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిపోయింది.అధిక జనాభాను నియంత్రించే క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 మే30వ తేదీ నుంచి ముగ్గురు పిల్లల నిబంధన అమల్లోకి వచ్చింది. 1994లో తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అప్పటి నుంచి స్థానిక ఎన్నికల్లో పోటీకి చాలా మందికి అడ్డంకిగా మారింది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఆనాటి ప్రభుత్వం చట్టం చేసింది. దాదాపు 30ఏళ్లుగా ఈ నిబంధనే కొనసాగుతోంది. అయితే, గతేడాది ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించగా.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు పోటీకి అనర్హులు పోటీచేసేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు పిల్లలు కలిగిన వారికి షాకింగ్ విషయమేనని చెప్పొచ్చు.

## లోకల్‌లో జనం "హ్యాండ్" ఇస్తారా? అండగా నిలబడతారా?

-మొదటిపేజీ తరువాయి

అమలు చేయడంతో పాటు ఇచ్చిన హామిలాను ఏ మేరకు అమలు జరిపారన్న దానిపైనే ఈ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసే అవకాశముంది. ప్రధానంగా రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాన్నిఅమలు చేసినప్పటికీ యూరియా కొరత కొంత రైతుల్లో అసంతృప్తి ఉంది. మరొకవైపు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఈ ప్రభుత్వంలో బాగానే విడుదలయ్యాయి. అయినా నిరుద్యోగ యువతలో ఎంత మేరకు అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమవుతుందిఇక ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేసింది. ఇది తమకు పాజిటివ్ గా ఓటింగ్ ఉంటుందని కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కూడా ఒకరకంగా తమకు అనుకూలంగా మారతాయని భావిస్తున్నారు. అయితే ఇచ్చిన హామిలు ఎంతమందికి అమలయ్యాయి? ఎంత మంది లబ్ది పొందారు? గత ప్రభుత్వం లో లబ్ది పొందిన వారితో పాటు ఈ ప్రభుత్వంలో మరికొంత మంది ప్రయోజనం పొందారా? లేక కోత విధించారా? అనేది ఫలితాలను బట్టి వెల్లడవుతుంది. గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి పథకం అమలయ్యేది. ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. ఇలా కొన్ని హామిలాను అమలు చేయకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళుతుంది. మరి ప్రజలు హ్యాండ్ ఇస్తారా? కాంగ్రెస్ కు అండగా నిలబడతారా? అన్నది ఎన్నికల ఫలితాల మాత్రమే తెలియనుంది.రాష్ట్రంలోని 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 12,733 పంచయతీలకు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.తెలంగాణలో నేటి నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చేసింది. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. అక్టోబర్ 9 నుంచి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఉండనుంది. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 31 న తొలి విడత పోలింగ్ జరగనుంది. పంచాయతీలకు రెండో విడత పోలింగ్ నవంబరు నాలుగో తేదీన, మూడో విడత నవంబరు 8వ తేదీన నిర్వహించనున్నారు. పోలింత్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. నవంబరు 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ జరగనుంది.

## హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బాకీ కార్డు అంటూ కేటీఆర్ చేస్తున్న ప్రచారం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని, వారి హయాంలో చేసిన అప్పులకు తాము మిత్తిలు కడుతున్నామని పేర్కొన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ ఎస్ నాయకులు బకాయి అనే పదం ఎత్తే అర్హత లేదన్నారు. నిరుద్యోగుల కలలు సాకారం, సబ్సిడీ తో గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పెంచడం, రుణమాఫీ, రైతు భరోసా, వరికి బోనస్, రేషన్ కార్డు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, వంటి సంక్షేమ కార్యక్రమాలు పజలకు అందించడం బాకీ పడ్డట్టా అని అయన ప్రశ్నించారు. కాళేశ్వరం, ఈ కార్ రేస్, స్కాంలో దొరకడంతో బీఆర్ఎస్ నాయకులకు దిక్కుతోచక బకాయి కార్డు పేరుతొ మోసపూరిత ప్రచారం చేస్తున్నారని అయన ఆరోపించారు. ఎరువుల పేరిట కేంద్రంలోని బీజేపీ మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజల మనస్సులో కాంగ్రెస్ ఉందని, స్థానిక ఎన్నికల్లో 80%శాతంకు పైగా సీట్లు గెలుచుకుంటామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందనే దీమాను అయన వ్యక్తం చేశారు. హైడ్రా పై అపోహలు వద్దని పేర్కొన్న అయన హైడ్రాను అభినందించారు.

**కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోంది**

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో తామే గెలుస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలో మంచి మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తారని జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 85 శాతం తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ అప్పుల పాల్జేశారని ఆరోపించారు. కేసీఆర్ చేసిన బాకీలను తమ ప్రభుత్వం కడుతోందని చెప్పుకొచ్చారు. మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బాకీ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని ఎద్దేవా చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు మహేష్ కుమార్ గౌడ్. బాకీ కార్డు అని బీఆర్ఎస్ నాయకులు అంటుంటే జనాలు నవ్వుతున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడం బాకీ పడినట్లా..? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ పడినట్లా..? అని నిలదీశారు. తెలంగాణ ప్రజల ఆత్మహత్యలకు కారణం కేసీఆర్ ప్రభుత్వమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు డ్రామాలు చేస్తే ప్రజలు తిరుగబడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి పదేళు కాపురం చేశారని ఆక్షేపించారు. ఇప్పటికీ బీఆర్ఎస్, బీజేపీ కలిసే ఉన్నాయని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**ఎంపీ ఈటల రాజేందర్‌కి మహేష్ గౌడ్ కౌంటర్**

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. జీవితాంతం బీసీల పేర్లతో ఓట్లు అడిగిన వారు ఇప్పుడు ఎందుకు నోరు తెరవడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఎక్కడ ఆగిందో ఈటల రాజేందర్ చెప్పాలని నిలదీశారు. ఈటల రాజేందర్ తాను ముదిరాజ్ బిడ్డనని అంటారని.. ఇప్పుడు బీసీల కోసం ఎందుకు మాట్లాడటం లేదని ఫైర్ అయ్యారు. బీసీల నోటి దగ్గర ముద్ద లాక్కుంటున్నా ఈటల, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కలిసి కోర్టులో పిల్స్ వేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వందశాతం ఓఆర్‌తో నాగపూర్ వందేభారత్

**హైదరాబాద్ :** భారతీయ రైల్వే శాఖ తీసుకున్న ఒక తెలివైన నిర్ణయం ఇప్పుడు సికింద్రాబాద్-నాగ్‌పూర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు కొత్త ఊపిరి పోసింది. ప్యాసింజర్ల రద్దీ లేదనే కారణంగా కోచ్‌ల సంఖ్యను తగ్గించి.. ఆ తరువాత రూట్ మ్యాప్‌లో చేసిన మార్పులు ఇప్పుడు అద్భుతమైన ఫలితాలనిస్తున్నాయి. ఈ ప్రణాళికాబద్ధమైన చర్యలకు రైల్వే శాఖ ఆలోచనకు సలాం కొట్టాల్సిందే.గత సంవత్సరం సెప్టెంబర్‌లో సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య వందేభారత్ సర్వీసు ప్రారంభమైనప్పుడు.. ఇది 20 కోచ్‌లతో నడిచిన దేశంలోనే రెండో సర్వీసుగా నిలిచింది. కానీ, ఆక్యుపెన్సీ రేషియో (సీట్ల వినియోగ నిష్పత్తి) 30 శాతం కూడా నమోదు కాకపోవడంతో.. రైల్వే శాఖ వెంటనే స్పందించి.. కోచ్‌ల సంఖ్యను కేవలం 8కి తగ్గించింది. దీంతో ఈ సర్వీసు మినీ వందేభారత్‌గా మారింది. అయితే.. కోచ్‌లు తగ్గించినా ఆక్యుపెన్సీ కేవలం 75 శాతం నుంచి 85 శాతం మధ్యనే ఉండిపోయింది. దీనిపై దృష్టి పెట్టిన రైల్వే శాఖ లోపం ఎక్కడుందో తెలుసుకునేందుకు ఒక సమగ్ర రూట్ సర్వే నిర్వహించింది.సర్వేలో తేలిందేమిటంటే.. ఈ రూట్‌లో అత్యధిక మంది ప్రయాణికులు నాగ్‌పూర్ లేదా సికింద్రాబాద్‌తో పాటు మంచిర్యాల మరియు సిర్పూర్-కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి ప్రయాణించాలనుకుంటున్నారు. కానీ.. ఈ రెండు ముఖ్యమైన పట్టణాల్లో రైలుకు హాల్ట్ లేదు. ప్రయాణికుల అవసరాలను గుర్తించిన రైల్వే శాఖ వెంటనే అప్రమత్తమై.. పది రోజుల క్రితం ఈ రెండు ప్రాంతాలలో స్టాప్‌లను అందుబాటులోకి తెచ్చింది.రైల్వే శాఖ తీసుకున్న ఈ వ్యూహ ఫలితం తక్షణమే కనిపించింది. స్టాప్‌లు అందుబాటులోకి వచ్చిన వెంటనే ఆక్యుపెన్సీ రేషియో ఒక్కసారిగా వంద శాతాన్ని మించింది. ప్రస్తుతం ఈ 8 కోచ్‌ల మినీ వందేభారత్‌లో సుమారు 550 సీట్లు ఉండగా.. 600కు పైగా టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఇది రైల్వే అధికారులు ఎంత తెలివైన ఆలోచనతో పని చేశారో తెలియజేస్తుంది.కొత్త స్టాప్‌లు ప్రారంభించిన తరువాత రైల్వే శాఖకు అదనంగా వచ్చిన ఆదాయమే దీని సక్సెస్ ఫార్ములాను రుజువు చేస్తుంది. సెప్టెంబర్ 22న సికింద్రాబాద్-నాగ్‌పూర్ ట్రిప్‌లో మొత్తం 588 మంది ప్రయాణించారు. ఇందులో అత్యధికంగా నాగ్‌పూర్ (40 శాతం), ఆ తర్వాత మంచిర్యాలలో (18 శాతం) ప్రయాణికులు దిగారు. ఆ ఒక్కరోజు ఈ రెండు కొత్త స్టాప్‌ల ద్వారా రైల్వేకు అదనంగా రూ.2.06 లక్షల ఆదాయం వచ్చింది.

# సంపాదకీయం

## రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %–ా, దీ, ాదీ, ా% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. ఒ గ్రూప్ రక్తం కలిగిన వారిని "విశ్వదాత" అని, ఎబి . గ్రూపుల రక్తం కలిగినవారిని "విశ్వ గ్రహీత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధి గ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# శాపంగా మారుతున్న వృద్ధాప్యం!



బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట.మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు కుంటున్నారు. 1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతి ఏటా అక్టోబర్ 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకింతం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# శరన్నవరాత్రుల ప్రాశస్త్యం



ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రులలో చివరి రోజు.. అంటే ఆశ్వయుజ శుక్లపక్ష నవమిని "మహర్నవమి" అంటారు. "దుర్గాష్టమి", "విజయదశమి" లాగే "మహర్న వమి" కూడా అమ్మవారికి విశేషమైన రోజు. మహర్నవమి నాడు అమ్మవారిని "అపరాజిత"గా పూజిస్తారు. మహిషాసు రమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు.శరన్నవరాత్రులలో అత్యంత ప్రధానమైనది మహా నవమి. చివరి మూడు రోజులైనా అమ్మవారిని పూజించాలని దేవీ భాగవతంలో పేర్కొన బడింది. జగజ్జనని ఆరాధన తొమ్మిది రోజులు చేయడం శ్రేష్టం కాగా, చేయలేని వారు సప్తమి నుండి మూడు రోజులు త్రిరాత్ర వ్రతమని పూజలు చేస్తారు. అది కూడా కుదరని పక్షంలో మహా నవమి రోజైనా తప్పక అమ్మవారిని పూజించాలి. దసరా పూజలకు ఇదే ప్రధానం. విజయ దశమి పూజ అనేది పున: పూజ, ఉద్వాసన మాత్రమే అని నిర్ణయ సింధువులో స్పష్టంగా తెలియ జేయబడినది. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున "కన్యా పూజ" నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. అమ్మవారికి అభిషేకం చేసి ముఖాన కుంకుమ దిద్ది, కొత్త బట్టలు సమర్పిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపు కుంటారు.ఇతర రాష్ట్రాల్లో దుర్గాష్టమి రోజున ఆయుధ పూజ చేయగా కేరళ రాష్ట్రంలో మాత్రం మహర్నవమి నాడు ఆయుధ పూజ చేసే సంప్రదాయం కొనసాగుతోంది. క్షత్రియులు, కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఆయుధపూజను నిర్వహిస్తారు. నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్న వమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటా యి. విజయవాడ, కలకత్త, ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సింహ వాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకు శం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదని విశ్వాసం. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులను సంహరిం చింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. భగీరథుడు గంగను భువి నుంచి దివికి తెచ్చింది కూడా ఈనాడే. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. దుర్గాష్టమి, విజయదశమి లాగే 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో అపరాజితాదేవి దుర్మార్గులను ఓడించి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత – అంటే ఏవరి చేతా ఓడించబడనిది అని అర్థం. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే... అంటూ అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ ను ఆరాధించిన వారికి, మహర్నమి నాడు అమ్మను స్తుతించినవారికి సకల వ్యాధుల బారినుండి కాపాడి సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది, అపమృత్యువును పోగొడుతుంది, పరిపుష్టికరమైన ఆహారాన్నిస్తుంది, సకలసంపదల నిస్తుంది.

# చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సహకారం అందిస్తా





## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** ఉన్నత చదువులలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు అండగా ఉంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.గ్రూప్ 2పరీక్షలోఉత్తీర్ణత సాధించి ఏఎస్ఓ లా ఆఫీసర్ (తెలంగాణ సచివాలయం)గా ఎంపికైన ఎంపల్లి క్రాంతిరణదేవ్ ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం శివసాయినగర్ లోని వారి నివాసంలో శాలువా కప్పి అభినందించారు.పేద కుటుంబాలలో చదువునభ్యసించే విద్యార్థులకు బిఎల్అర్ ట్రస్టు తరపున అవసరమైన ఛాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఎంబీబీఎస్ సీటు సంపాదించి ఫీజు చెల్లించని వారికి తాను ఫీజు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్,నేతలు పాల్గొన్నారు.

## క్రాంతి భవనంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)** దసరా బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సంస్కార భారతి,గోల్కొండ బాగ్,శివ శంకర క్రాంతి సేవా సమితి ఆధ్వర్యంలో కార్వాన్ ప్రాంతంలోని క్రాంతి భవనంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాలలో బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున హాజరై తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో వేడుకగా నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో శివ శంకర,క్రాంతి సేవ సమితి అధ్యక్షులు పడాల అనంతకృష్ణ,సమితి కోశాధికారి నల్ల నర్సింగ్ సమితి మహిళ విభాగం నాయకురాలు రావుల సృజన లు పాల్గొని బతుకమ్మ వేడుకల్లో మొదటి ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. ఆటపాటల్లో పాల్గొన్న ప్రతి మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.

## బతుకమ్మ సంబరాల్లో జటాయు బ్యూటీ కిట్స్ అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ బండి మమత







**బెల్లంపల్లి,సెప్టెంబర్30(సూర్యరేఖ)**బతుకమ్మ వేడుకల్లో జటాయు కాస్మెటిక్స్ సంస్థ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మేనేజింగ్ డైరెక్టర్ బండి మమతా యాదవ్,బండి లక్ష్మణ్ స్వయంగా బతుకమ్మ పోటీల్లో విజేతలకు బ్యూటీ కిట్స్ అందజేశారు.హనుమాన్ బస్తీ 33వ వార్డులో అత్యుత్తమ బతుకమ్మలకు 5 బహుమతులు, పోచమ్మ చెరువు వద్ద 5 బెస్ట్ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్వేత,జడ్జిగా దాసరి విజయ, వ్యాఖ్యాతలుగా మోహన్ రాజేంద్ర,12వ వార్డు నెల్లి రమేష్ శ్రీలత పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని డాబిఆర్ అంబేద్కర్ భవన్ మొదటి అంతస్తు కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్డిఎఫ్) ధ్వారా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమ(సీడీపీ) నిధులతో సుమారు రూ.40 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ పన్నాల దేవేందర్,తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో మీర్పేట్-హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,డా.బిఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె శంకర్,ప్రధాన కార్యదర్శి మెండ రఘువరన్,పర్ణటీ నరేందర్, హనుమండ్ల విజయ్ జితేందర్, బాలచందర్ సందీప్సాయి శ్రీనివాస్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మలో నల్లుల సంగీత ప్రతిభ మెరిసి మొదటి బహుమతి





**బెల్లంపల్లి,సెప్టెంబర్30(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి వారు శ్రద్ధగా నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు రంగురంగులుగా సాగాయి.ఈ వేడుకల్లో2వ గ్రౌండ్లో జరిగిన పోటీల్లో నల్లుల సంగీత తన సృజనాత్మకతతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారి రూపాన్ని కనులకు కట్టినట్టుగా తీర్చిదిద్దుతూ ప్రతి పువ్వును అమ్మవారి అలంకరణకు ప్రతిరూపంలా మలిచారు.ఈ కృషి ఫలితంగా సంగీత మొదటి బహుమతి అందుకున్నారు.విజయాన్ని ఆనందంగా పంచుకుంటూ,ఈ కార్యక్రమాన్ని అందంగా నిర్వహించిన సింగరేణి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## విదేశాల్లో బతుకమ్మ రీలు చేసి మొదటి బహుమతి

**ఆవుల స్రవంతి బహుమతి ప్రధానం చేసిన తెలంగాణ డెవలప్ మెంట్ ఫోరం డిసీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత చల్ల**



**బెల్లంపల్లి,సెప్టెంబర్30(సూర్యరేఖ)** ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో తెలంగాణ ఆడపడుచులు సంవత్సరానికి ఒకసారి ఆడుకునే బతుకమ్మ ఆటకు,తెలంగాణలోనే కాకుండా, విదేశాల్లోనూ ఆదరణ ఉందని చెప్పారు.మాస్టర్ ఆఫ్ కంప్యూటర్స్ చదివిన బెల్లంపల్లికి చెందిన ఆవుల కొమురయ్య,నిర్మల దంపతుల కూతురు ఆవుల స్రవంతి,భర్తతోపాటు విదేశాలకు వెళ్లిన స్రవంతి ఉద్యోగం చేస్తూనే తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ ఆటపై తన స్నేహితులతో కలిసి బతుకమ్మ ఆట రీల్స్ చేశారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం డిసి 25 వ వార్షికోత్సవం సందర్భంగా వాషింగ్టన్ డిసి వర్జినీయాలో ఏర్పాటుచేసిన,20వ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లికి చెందిన ఆవుల స్రవంతి స్నేహితులు,బతుకమ్మ ఆట,పాటల్లో పాల్గొని మొదటి బహుమతి గెలుచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ప్రముఖ గాయని, కెఎస్ చైత్ర హాజరు కాగా,టిడిఎఫ్ డిసి వ్యవస్థాపక అధ్యక్షురాలు,కవితా చల్ల,చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నారు.

## ప్రకృతితో మానవ అనుబంధాన్ని మమేకం చేసేది బతుకమ్మ పండుగ..

**ఆల్వాల్ నరేందర్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని బీజేపీ లంగర్ హౌస్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆల్వాల్ నరేందర్ అన్నారు.లంగర్ హౌస్ డివిజన్ డివిజన్ అంబేద్కర్ కాలనీలో ఆల్వాల్ కుటుంభం ఆల్వాల్ నరేందర్ అధ్యర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆల్వాల్ నరేందర్ మాట్లాడుతూ...పూలు విరిసే కాలంలో జల వనరులు పొంగిపొర్లే సమయంలో భూమితో జలంతో ప్రకృతితో మానవ అనుబంధాన్ని మమేకం చేసే మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు,ప్రేమ,స్నేహం,బంధుత్వం,ఆప్యాయతలు, భక్తి మొదలైన భావాలన్నింటినీ పాటల రూపంలో వ్యక్తపరచే అద్భుత ఘట్టం బతుకమ్మ అని అన్నారు.బతుకమ్మ పండుగ ఆరంభానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ,తెలంగాణ అస్తిత్వానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ వేడుకలో ఆల్వాల్ కుటుంభ సభ్యులు రవి,నితేష్,హేమంత్,దీక్షిత్,గంగోల శ్రీనివాస్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లికార్జుననగర్ కాలనీ దుర్గభవానిలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీలో దుర్గాభవాని సన్నిధి వద్ద సద్దుల బతుకమ్మ పండుగ వైభవంగా మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.కాలనీ మహిళలంతా ఐక్యంగా తిరోక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి దుర్గ భవాని సన్నిధికి చేరుకొని బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.చాలా సంతోషంగా ఆనందంగా అక్కా చెల్లెలు సద్దుల బతుకమ్మ మహా వైభవంగా జరుపుకోవడం జరిగినది.ఈ మహాసద్దుల బతుకమ్మ సహకరించిన సంఘీ స్వామి యాదవ్,అనిల్ కుమార్, బేకరీ తాటిసంపత్,సిహెచ్ గురునాథ్ వనమల్ల కిరణ్ గోవిందరెడ్డి అరుణ్ కుమార్ శుభం సింగ్, మంగలిపల్లి మహేష్ బాలకృష్ణ చిన్న శ్రీకాంత్ యాదవ్ శరత్ రెడ్డి,మదన్ యాదవ్,అంజి శ్రీరామ్ తదితరులకు కాలనీమహిళలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గ ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్లి పిఎన్టికాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్30 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ లోని పిఎన్టికాలనీ ప్రజలు ఆకాల వర్షాల వల్ల రాకపోకలకు రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొన్న సమస్యను తెలుసుకున్నారు.ఈ సమస్యలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...హబ్సిగూడ డివిజన్లో అకాల వర్షాల వల్ల కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,పర్యటించి సమస్యలు తీసుకొని పరిష్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా),హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న,హబ్సిగూడా డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సరస్వతికాలనీ స్వరూప్ నగర్ సత్యనగర్ కాలనీ పద్మావతికాలనీ సాయిబాబా కాలనీ సాయిరామ్ కాలనీ న్యూశాంతినగర్ లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆయా కాలనీలలో జరిగిన బతుకమ్మ సంబరాల వేడుకల్లో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మహిళలతో కలిసి పాల్గొని బతుకమ్మ ఆడి పాడారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం మహిళలు తీరొక్క పూలను పేర్చి రంగురంగుల బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మలన్నీ ఒకదగ్గర పెట్టి వాటి చుట్టూ బతుకమ్మ ఆడుతూ.. పాటలు పాడుతూ ఘనంగా నిర్వహించారు. వెళ్లిరా బతుకమ్మ.. మళ్లీరా బతుకమ్మ' అంటూ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 15లోగా ప్రతి అంశంలోను పురోగతి సాధించాలి





## జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.

**నారాయణపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)**నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం (30సెప్టెంబర్)విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ సమావేశంలో పలు అంశాలను పరిశీలిస్తూ,అక్టోబర్15లోగా ప్రతి అంశంలోను స్పష్టమైన పురోగతి సాధించాలని అధి కారులను ఆదేశించారు. సమీక్షలో విద్యార్థుల నమోదు ఎన్ రోల్ మెంట్,ఆధార్ లింకేజీ,టిసి ఆమోదాలు,మిస్సింగ్ స్టూడెంట్స్ వివరాలు ఖచ్చితంగ నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక వసతులు పాఠశాలల్లో మరుగుదొడ్లు విద్యుత్,తాగునీరు లేనిచోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రాప్ బాక్స్ అప్ లోడ్స్ ఇతర హాజరు ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాలు పెంచి,పెండింగ్ ఉన్న రిజిస్ట్రేషన్లుపూర్తి చేయాలని పేర్కొన్నారు.ఆధార్ ఏపీఏఏఆర్.జనరేషన్ ప్రతివిద్యార్థి ఆధార్ ధృవీకరణ పూర్తయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.స్కూల్ యూనిఫార్ములు అన్ని విద్యార్థులకు జతల వారీగా దుస్తులు సకాలం లో పంపిణీ అయ్యేలా చర్యలుతీసుకోవాలని సూచించారు.ఇంటర్నెట్ ఇతరకంప్యూటర్ రిపేర్లు అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ కోసం అవసరమైన సదుపాయాలుకల్పించాలని చెప్పారు. ఖాళీగా ఉన్న నాన్-టిచింగ్ పోస్టులను నియమావళి ప్రకారం తక్షణమే భర్తీ చేయాలని సూచించారు.కేజీ బీవీల మరమ్మత్తులు,భవితా సెంటర్ల పనులు, భవనాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.మొక్కలు నాటడంలో అన్ని పాఠశాలలు100 శాతం పాల్గొనాలని,కనీసం100 మొక్కలు నాటి ఫోటోలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. పీఎం పోషన్ (ఎండిఎం): విద్యార్థుల భోజన సరఫరా,ఆరోగ్య పరీక్షలు, న్యూట్రిషన్ గార్డెన్ల ఏర్పాటులో లోపాలు సరిచేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయుల శిక్షణ విద్యార్థుల పఠన అలవాట్ల పెంపు కోసం లైబ్రరీ పీరియడ్స్ తప్పనిసరి చేయాలని చెప్పారు. సంబంధిత మండలాలు వెంటనే బిల్లులు సమర్పిం చాలని ఆదేశించారు. నాన్-లిటరేట్ నమోదు అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యకలాపాలను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ ప్రతి ఎంఇఓ సీహెచ్చెమ్ హెడ్మాస్టర్స్,ఉపాధ్యాయుడు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.నిర్దేశించిన అక్టోబర్15 గడువు నాటికి ప్రతి అంశంలో ఫలితాలు కనబడాలని స్పష్టమైన గడువు విధించారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు ఏఎంఓవిద్యాసాగర్,సీఎంఓ రాజేంద్రకుమార్ ఎస్వో నాగార్జున, నర్మద అన్ని మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ డివిజన్ లో దేవి నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంపిఆర్





**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** దేవినవరాత్రుల సందర్బంగా ఇందిరనగర్ శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్,ఐకాన్ యూత్ అసోసియేషన్ ఇందిరనగర్ గంగాలక్ష్మి భవాని దేవాలయం ఇందిర నగర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రఫిక్ వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్ అంబికా గాయత్రి గౌడ్ పూస సత్తన్న దివిటీ మల్లయ్య సవుల శ్రీను గూడమని భాస్కర్ మనోహర్ మధు తరుణ్ చరణ్ వేణుమాధవ్ మణిధర్ షాగా శ్రీధర్ బుల్లెట్ అశోక్ పంతులూరి భాస్కర్ చింటు నవీన్ సలీం సురేందర్ స్వామి రమణ మధు బాలు అంగల్ల సందీప్ సాయి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు..




**నిజాంపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం ఎరుకల మండల అధ్యక్షులు కోనేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి ఏకలవ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సెప్టెంబర్ 30న ఆనాదికాలం నుండి ఆదివాసుల మైన మేము మాకుల దైవమైనటువంటి ఏకలవ్యని జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల వారిని గుర్తించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేలా చూడాలని,జీవన ఉపాధి లేని వారికి జీవనాభివృద్ధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఎరుకల ఏకలవ్యల సంఘం సభ్యులురాజు,పర్శరాములు, ప్రభాకర్,నర్సింలు,పోచయ్య,యాదగిరి,సోని, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో మండిపోతున్న పూలధరలు..




**నిజాంపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మండల కేంద్రంలో పూలధరలు మండిపోతున్నాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా గనుక,తంగేడు పువ్వు దొరకకపోవడంతో బంతిపూల ధర కిలోకి రూ.120 నుండి రూ.160 విక్రయిస్తున్నారు.అలాగే గిరిజన లంబాడిలు గునుకపువ్వును తీసుకువెళ్లి పట్టణాలలో అమ్ముకోవడంతో పువ్వుకు కొరత ఏర్పడిందని,దీంతో పూల ధరలు అధికంగా పెరిగాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మరికొందరు కాగితాలతో తయారుచేసిన బతుకమ్మలకు మొగ్గు చూపుతున్నారు.

## శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్ నుండి భవనమ్మపల్లికి పాదయాత్ర..



**అందోల్,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)** మాత తుల్జాభవాని నవరాత్రులను పురస్కరించుకుని జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండల్లోని భవనమ్మపల్లి గ్రామంలో శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ పాదయాత్ర కమిటీ ఆధ్వర్యంలో భవానిమాతా మందిరం నుండి భవనంపల్లిలోని శ్రీతుల్జా భవాని మాత మందిరం వరకు పాదయాత్రగా తరలి వెళ్లారు. మార్గ మధ్యలో సత్వర్,ఖాసింపుర్,గోపంపల్లిలో పాదయాత్రగా వచ్చిన భక్తులకు అరటిపండ్లు,అన్నదానంను ఏర్పాటు చేశారు.దుర్గాభవాని మాత మందిరం సాక్షాత్తు ఛత్రపతి శివాజీ మహారాజ్ చే నిర్మించబడింది.దేవి నవరాత్రుల్లో దర్శనానికి తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా కర్ణాటక నుంచి అనేకమంది భక్తులు తరలివస్తుంటారు.పాదయాత్రలో కమిటీ సభ్యులు కొండపురం నర్సిములు,డాక్టర్.పెద్దగొల్ల నారాయణ,విశ్వనాథ్ యాదవ్ దుర్గాయ్య,శంకర్ సాగర్,మోహన్, మాదినం శివప్రసాద్ మహమ్మద్ ఇమ్రాన్ మారుతి ఆనంద్ ఈశ్వర్ సందీప్ జగన్,శంకర్ యాదవ్ సాయినాథ్ కలాం పవన్ తుక్కరామ్,నితీష్,హరీష్ పాటిల్ సిద్దు ముదిరాజ్ అరుణ్,గ్రామస్తులు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన పరిపాటి సుధాకర్ రెడ్డి..



**నిజాంపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మండల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరిపాటి సుధాకర్ రెడ్డి, బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీక అయిన ఈ విజయదశమి పండుగ మీ జీవితాల్లో ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని కోరారు. అమ్మలగన్న అమ్మ దుర్గామాత ఆశీస్సులతో ధర్మం,న్యాయం విజయవంతం కావాలని,ఆశిస్తూ అందరికీ విజయదశమి (దసరా)శుభాకాంక్షలు తెలిపారు.

## దమ్మాయిగూడలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు..



**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** దమ్మాయిగూడ శ్రీసాయి హరి హర ప్రశాంతి,బోరేద ఎంక్లేవ్ కమిటీ సభ్యులు కాలనీలో సోమవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ సంబరాలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఉత్సాహం గా బతుకమ్మ ఆడి పాటలు పాడారు. కాలనీ మహిళలందరూ కలిసిమెలిసి సద్దుల బతుకమ్మ ఆడుతూ,అనంతరం కాలనీలో ఏర్పాటు చేసినటువంటి కొలనులో నిమజ్జనం చేశారు. ఈ వేడుకలో చుట్టుపక్కల కాలనీల మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో వేణు మాధవ్ ఎన్.ఎస్. ఎన్.మూర్తి, రమేష్,శ్రీనివాస్, కె,శ్రీనివాస్ ,బి,ప్రశాంత్, గిరిధర్ వెంకటరావు మిగిలిన కాలనీ సభ్యులు,తమ ప్రత్యేక సహకారం అందించారు.

## బెల్ట్ షాపులపై దాడులు ఆరుగురుపై కేసు నమోదు..




**నిజాంపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మండల పరిధిలో గల కల్వకుంట గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా మద్యం(బెల్ట్ షాప్) నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన నర్సాగౌడ్,అశోక్ గౌడ్ నారగౌడ్ దత్తగౌడ్ బాలకృష్ణగౌడ్,లవద్ద సుమారు 64లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.మండల వ్యాప్తంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## హబ్సిగూడ డివిజన్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పోరేటర్ కక్కిరేణి చేతనహరీష్



**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డినగర్, రామ్ రెడ్డినగర్,గణేష్ నగర్,హబ్సిగూడ సీట్ నెంబర్ హబ్సిగూడ సీట్ -8తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగ జరిగింది.బతుకమ్మ సంబరాలు హబ్సిగూడ కార్పోరేటర్ కక్కిరేణి చేతనహరి పాల్గొని బతుకమ్మ ఆడి మహిళలతో సందడి చేశారు. పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని కార్పోరేటర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మహిళలు పెద్ద ఎత్తున సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపిన వెల్దుర్తి వెంకటేష్ గౌడ్..

**నిజాంపేట,సెప్టెంబర్30 (సూర్యరేఖ)** మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, బతుకమ్మ విజయదశమి (దసరా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చెడుపై మంచి సాధించి విజయానికి ప్రతీక అయిన ఈ విజయదశమి పండుగ మీ జీవితాల్లో ఆనందాన్ని,సంతోషాన్ని నింపాలని అమ్మలగన్న అమ్మ దుర్గామాత ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అష్ట ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ ప్రజలకు



మరింత మంచి పాలన అందించాలని,అలాగే మెదక్ నియోజకవర్గాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మరింత అభివృద్ధి బాటలో నడిపించాలని ఆదుర్గమ్మ తల్లిని వేడుకున్నామన్నారు.అందరికీ ముందస్తుగా బతుకమ్మ (దసరా)పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**ఉప్పల్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** సద్దుల బతుకమ్మ పండుగని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ లోని పలు కాలనీలో బస్తీల్లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతాప్రవీణ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి బతుకమ్మ పండుగ ప్రత్యేకతను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగానే కాకుండా యావత్ ప్రపంచానికే బతుకమ్మ గొప్పతనాన్ని మన సాంప్రదాయాన్ని ఎంతో పెంపొందించారని ప్రపంచంలో ఎక్కడైనా దేవుళ్లను పూజించే సాంప్రదాయాన్ని చూసామని,పూలనే దేవుళ్ళుగా పూజించే సాంప్రదాయం కేవలం మన తెలుగు ప్రజలలోనే ఉన్నదని అన్నారు.అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ బతుకమ్మ పార్కులో అన్ని ఏర్పాట్లు చేశామని,డివిజన్ ప్రజలకు బతుకమ్మ ఆడదానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్తీలు,కాలనీలలో బతుకమ్మ సంపులకు కవర్లు మరియు జెసిపితో బతుకమ్మ వేయడానికి సంపులు ఏర్పాటు చేశామని,డివిజన్లో అన్ని ప్రాంతాలలో బతుకమ్మ నిమజ్జనానికి జిహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా లైట్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.బతుకమ్మ సంబరాల అనంతరం చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలు,ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని,ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

పోలీసు,రెవిన్యూ అధికారులు.

**నారాయణపేట,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)** ప్రతి నెల చివరి తేదిన పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందని పోలీసు రెవిన్యూ అధికారులు తెలిపారు. నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్,రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి,ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని,దానికి కృషి చేయాలని అన్నారు.కుల నిర్మూలనకు,ఎస్సీ,ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు,వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని,అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయువిధానం



గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు.పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైన దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అంటరాని తనం నేరమన్నారు.కులమతాల్లో తేడాలేకుండా అందరూ కలిసి కట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతి వల్ల నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి





## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ కి ఫోన్ చేసిన మంత్రి..

**నారాయణపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)**కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది.ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్ కుసుమూర్తి,ఎస్కె పల్లి,తంగిడి,హిందూపూర్,కుసుమూర్తి,మారుతినగర్ ప్రాంతాలు నీట మునిగాయి. వరద ఎక్కువగా వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలుతీసుకోవాలి అని ఆదేశించారు. మంగళవారం ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పర్యటించి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..2008-09 సంవత్సరంలో భారీ వరదవచ్చింది.ఆ తర్వాత మళ్ళీఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది. దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగింది.అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదు. అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి ముఖ్యంగా యువత ఏం అవుతుందని ఏమరుపాటుగా ఉండ కూడదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడేబల్లూరు ప్రభుత్వ పాఠశాల,మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు. వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్, తహసిల్దార్లకు ఆదేశించారు. నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని భరోసా కల్పించారు.

# దసరాకు..ముక్కా సుక్కా లేనట్లేనా..?




**గాంధీ జయంతి నాడే దసరా పండుగ..**

**కొల్చారం,సెప్టెంబర్30(సూర్యరేఖ)** తెలంగాణాలో పండుగ,పబ్బం,ఇంట్లో ఫంక్షన్..బంతి ఏదైనా మాంసం,మందు లేనిదే కిక్కు ఉండదు.ఆద్ ఓ అనవాయితీగా వస్తుంది.ఇక దసరా అంటే సాధారణంగా ఒక కిక్కు.ఏ పండగకి లేనంతగా దసరా పండుగకు అంత జోష్ ఉంటుంది.ఇదే రోజు చుక్క ముక్క ఉండాల్సిందే..అంతేకాకుండా పల్లె పట్టణం లేకుండా మద్యం ఏరులై పారుతోంది.కుటుంబ సభ్యులంతా మద్యం మత్తును గమ్మత్తుగా ఎంజాయ్ చేస్తుంటారు. మద్యంతోపాటు మటన్ చికెన్,ఫిష్. ఫ్రాన్స్ ఉండాల్సందే..అయితే ఈసారి దసరాకు ముక్క చుక్కపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



**-ఒకే రోజు గాంధీ జయంతి..దసరా..**

అక్టోబరు 2నగాంధీ జయంతి నాడే దసరా పండగ కూడా వస్తోంది.ఈ నేపథ్యంలో మద్యం,మాంసం విక్రయాలపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. సాధారణంగా గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలు మూసి వేయడం అనవాయితీ.. అయితే అన్ని పండుగల మాదిరిగా దసరా ఉండదు. ఆ రోజున చాలా మందికి చుక్క లేనిదే..ముద్ద తిగదు.అందుకోసం అక్టోబర్ 2న మద్యం,మాంసం విక్రయాలపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అక్టోబరు2న మద్యం,మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశించాలా.? మినహాయింపు ఇవ్వాలా.? అనే దానిపై మల్లగుల్లాలు పడుతున్నారు..

**-మాంసానికి మస్తు గిరాకీ..**

దసరాకి మాంసాహారులైన ప్రతి ఇంట్లో ముక్క ఉండాల్సిందే.. గొర్రెలు,మేకలు,పొట్టేళ్లు,మేక పోతులను కోసి వాటాలు వేయాల్సిందే.నాటు కోళ్లు, ఫారం కోళుచేపలు రొయ్యలకు సైతం మస్తు గిరాకీ ఉంటోంది.ఇలా ప్రచేస్తున్నార పండుగ జరుపుకుంటారు.





గ్రామాలు పట్టణాలలోని వ్యాపారస్తులు దుకాణాదారులు పెద్ద పెద్ద వాహనాల యాజమానులు దసరా పండుగ సందర్భంగా వారి దుకాణాలు పరిశ్రమలు వాహనాల ముందు మేక పోతులు గొర్రె పోతులు బలి ఇవ్వడం అనవాయితీ, ఇందుకోసం పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మేకలు,గొర్రెలు,కోళు ,,చేపలు,రొయ్యలను వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. అయితే దసరా ఒక వేల మాంసం దుకాణాలను మూసివేసినట్లయితే ముక్కపై తీవ్ర ప్రభావం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు,

# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు



**నారాయణపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈవేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు.జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తో పాటు జిల్లా యంత్రాంగం భాగస్వాము లైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభను సంతరించు కుంది.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,గౌరీ మాతనుస్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి.ప్రకృ తిని ఆరాధించే ఈ వేడుకవొన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా,అన్ని శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు.కలెక్టర్ గౌరీ మాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ,పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడిం పజేశాయి.సాయంత్రం 5గంటల నుండి రాత్రి వరకు ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ,తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో,అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా కోలాటాలు బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసిన సందడి వాతావరణం కనిపించింది.ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వితంతువులు,ఒంటరి మహిళలకు స్వయం ఉపాధికై ఆర్థిక సహాయం సద్వినియోగ చేసుకోవాలి

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వ పథకాల ద్వారా వెనుకబడిన వర్గాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించడానికి ముఖ్యమైన నిర్ణయం తీసుకోని వితంతువులు, ఒంటరి మహిళలకు స్వయం ఉపాధికై ఆర్థిక సహాయం,మోపేడ్ లేదా ఈ బైక్ కొనడానికి సబ్సిడీ ఇస్తుందని రాష్ట్ర దూదేకుల సంఘం సంక్షేమ కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దూదేకుల,పకీరుల సమాజాలకు చెందిన వితంతువులు ఒంటరి మహిళలు,అలాగే సాధారణ మహిళల కోసం కొత్త పథకాలు ప్రవేశపెట్టబడ్డాయని,ఈ పథకాల ద్వారా ఆర్థిక స్థిరత్వం కల్పిస్తూ,స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించడానికి సహాయం అందిస్తున్నారన్నారు. అర్హత గల మహిళలకు ఒక్కొక్కరికి రూ.50వేలు ఆర్థిక సహాయం ఉద్యోగాలు వ్యాపార అవసరాలు ప్రయాణ సౌకర్యం కోసం సబ్సిడీ పై మోపేడ్,ఈ బైక్ కోసం ఒక్కొక్కరికి రూ.1లక్ష వరకు ఆర్థిక సహాయం.దరఖాస్తు కై అక్టోబర్ 6వ తేదీ చివరని తెలిపారు. వితంతువులు,ఒంటరి మహిళలు తమ జీవితాన్ని గౌరవప్రదంగా ముందుకు తీసుకువెళ్ల డానికి ఈ పథకాలు దోహదం చేస్తాయన్నారు. దూదేకుల కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వారి ఆర్థికాభివృద్ధి,జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సమాజ స్థితిగతులను మెరుగుపరచడంలో కట్టుబడి ఉందని గుర్తుచేశారు. దూదేకుల సమాజ ఆర్థికాభివృద్ధి విద్యా, ఉపాధి అవకాశాలను విస్తరిం చడానికి ప్రత్యేక దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మైనారిటీ సంక్షేమ మంత్రివ ర్యులు అట్లూరు లక్ష్మణ్ కుమార్,లకు రాష్ట్ర దూదేకుల సంఘం సంక్షేమ కార్యదర్శి మహమ్మద్ రాజమ్మద్ ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు.



## ఆచార వ్యవహారాలు,సంస్కృతీ సాంప్రదాయాలతో పండుగలను జరుపుకుందాం..

**జొన్నాడ నితీష్ రెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)**హిందు సంస్కృతీ సాంప్రదాయాలు,ఆచార వ్యవహారాలతో హిందుబంధువులందరం పండుగలను జరుపుకుందామని భారతీయ జనతా పార్టీ అనుబంధ ఏబీవీపీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు జొన్నాడ నితీష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా లంగర్ హౌస్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జొన్నాడ నితీష్ రెడ్డి మాట్లాడుతూ...భక్తి భావంతో దేవినవరాత్రుల అమ్మవారి పూజలు,మహిళలు బతుకమ్మ ఆటపాటలు దేశ సంస్కృతిని చాటిచేప్పే విధంగా జరుపుకోవాలని సూచించారు.పలు పండుగల సందర్భాలలో పూజలు ఊరేగింపుల్లో శబ్ద కాలుశ్యం వెదజల్లి కర్ణభేరి దెబ్బతినే విధంగా డీజే ధ్వనులు,హంగులు ఆర్భాటాలు పండుగల ప్రముఖ్యతను దెబ్బతీయకుండా జరుపుకోవాలని జొన్నాడ నితీష్ రెడ్డి ప్రజలకు హితభోద చేశారు.

## దుర్గాదేవి రూపంలో దుర్గమ్మ అమ్మవారు..



**నిజాంపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ 21వ వార్షికోత్సవం సందర్భంగా 9వ రోజు దుర్గమ్మ వారు దుర్గదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ...దుర్గాదేవి అవతారం అనేది దుర్మార్గుడనే రాక్షసుడిని సంహరించడానికి లలితా దేవి తీసుకున్న రూపం దుర్గాష్టమి రోజున వస్తుందన్నారు.అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ గ్రామస్తుల సహకారంతో దీపాఅలంకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో శ్రీదుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,ఉపాధ్యక్షులు తమ్మలి రమేష్,కోశాధికారి తిరుమల్ గౌడ్,రాములుగౌడ్,ప్రవీణ్ కుమార్,పెద్ద పైడి శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,నాయిని రాజు,వాసు రెడ్డి,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



**నారాయణఖేడ్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** నారాయణఖేడ్ ఐదవ వార్డులో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గునుగు పువ్వులతో పాటు బంతి పూలతో రకరకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను సుందరంగా అలంకరించుకొని బతుకమ్మ పాటలు పాడారు.అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బి. రాజు పాల్గొన్నారు..

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,సెప్టెంబర్ 30 (సూర్యరేఖ)** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మణికొండ పరిధిలోని పంచవటి కాలనీ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని,జగన్మాత ఆశీర్వాదాలు పొందినంతరం ఉదయం 11.30 గంటలకు వెంకటేశ్వరకాలనీలో ఉపేందర్నాథ్ రెడ్డి నివాసంలో సమావేశానికి సాదరంగా సగౌరవంగా ఆహ్వానిస్తున్న సందర్భంగా తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్,ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**పొర పాట్లకు ఆస్కారం ఇవ్వద్దు..**
**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**



**నారాయణపేట,సెప్టెంబర్30(సూర్యరేఖ)** రాష్ట్రఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కా న్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు రెవిన్యూకలెక్టర్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని ఎక్కడా ఏచిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.ఎన్నికల విధుల పట్ల నిర్ల క్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు,మద్యం పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించి నారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు.నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థ వంతంగా నిర్వహించాలని సూచించారు.ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకో వాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించిని వృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మాన్ పవర్ మేనే జ్మెంట్,బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్ శిక్షణా కార్యక్రమాల నిర్వహణ మెటీరియ ల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మాని టరింగ్ మీడియా కమ్యూని కేషన్ హెల్ప్‌లైన్ కంప్లైంట్స్ రెడ్రెస్సల్,వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాలవారీగా సంబంధిత నోడల్ అధికారులు జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎలాంటి అంత రాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులనుని యమించామని,ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతా యుతంగా నిర్వర్తించాలన్నారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి.శాంతి యుత, స్వేచ్ఛాత్మక,పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడ బోమని హెచ్చరించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకుసాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలన్నారు.జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్డిసి రాజేందర్ గౌడ్,డి.ఎస్.పి నల్లపు లింగయ్య, జెడ్పీసీఈఓ మొగులప్ప,సీపీవో యోగానంద్, నోడల్ అధికారులు ఎంఏ. రషీద్ రెహమాన్ వెంకటేష్ సైదులు పాల్గొన్నారు.

# మంజీర పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్**
**పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ సెప్టెంబర్30(సూర్యరేఖ)** మంజీరా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.సోమవారం అర్ధరాత్రి ఆయన మండల పరిధిలోని గౌడ్గం జన్వాడ గ్రామాన్ని సందర్శించారు.. ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాలకు నిండా నీటితో పరివాహక ప్రాంతం ప్రవహిస్తుండడంతో గ్రామంలోకి నీరు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు అనంతరం స్వయంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి ట్రాక్టర్. తిరిగి మంజీరా పరివాహక ప్రాంతం నీటిని పరిశీలించారు. కాగా మంగళవారం నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి గౌడ్గం జనవాడను సందర్శించిమంజీర పరివాహక ప్రాంత నీరు ఉధృత్ని పరిశీలించారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నార వారి వెంట తాసిల్దార్ శివకృష్ణ. స్థానిక నాయకులు సచిన్ పటేల్ అనిల్ పటేల్ అంబోజి సంతోష్ గుర్నాథ్ శ్రీకాంత్.తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి పట్టణ పౌరులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**కామారెడ్డి,సెప్టెంబర్30(సూర్యరేఖ)** సురక్షిత ప్రయాణానికి వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు.మంగళవారం కామారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ భద్రత మరింతంగా మెరుగుపరచడానికి కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ను సమగ్రంగా పరిశీలించారు. కొత్త బస్టాండ్ నుండి లింగంపేట్ ఎల్లారెడ్డి వైపు వాహన రాకపోకలు సాఫీగా సాగేలా ట్రాఫిక్ సిగ్నల్ తనిఖీ చేసి ఇకపై వాహనదారులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ కు సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అని,సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు.ప్రతి ప్రయాణంలో ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా సురక్షితం అవుతుందని రాంగ్ రూటు లేదా అశ్రద్ధగా డ్రైవ్ చేయడం ప్రమాదా లకు పెంచుతుం దని తెలిపారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలు ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్ సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్ రాంగ్ సైడ్ డ్రైవింగ్ సమయం లో సెల్ ఫోన్ వాడడం, డ్రైవింగ్ అతివేగం లాంటివి చేసి వాహ నదారులకు ట్రాఫిక్ చాలన్లు జారీ చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. కామారెడ్డి పట్టణ పౌరులు వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చి తంగా పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలను కోరారు.ఎస్పీ వెంట ఏఎస్పి చైతన్య రెడ్డి,ట్రాఫిక్ ఎస్ఐ మహేష్,టౌన్ ఎస్ఐ నరేష్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు పెద్దపీట షబ్బీర్ అలీ..



**కామారెడ్డి,సెప్టెంబర్30(సూర్యరేఖ)**నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు రెండు పంటలకు సరిపడే సాగునీరు ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తెలిపారు.మంగళవారం ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడారు.ప్రాజెక్టు నీటి సామర్థ్యం నీటి నిల్వ ఇన్ఫ్లో వివరాలను అడిగి తెలుసుకున్నారు.గత 40 రోజులుగా నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల వివరాలను తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ వివరాలను తెలియజేశారు.భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం సింగూరు ప్రాజెక్టు నుండి ఒక్క లక్ష క్యూసెక్కుల నీరు వస్తున్నడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి దిగువకు 15వ వరద గేట్లను ఎత్తి ఒక లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ...నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు ప్రతి ఎకరాకి సాగునీరు అందిస్తామని తెలిపారు మొదటి ఆయకట్టు నుండి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు ఇలియాస్ అలి,తోపాటు నీటిపారుదల శాఖ ఏఈ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మక కానున్న స్థానిక సంస్థల ఎన్నికలు..



**కామారెడ్డి,సెప్టెంబర్ 30(సూర్యరేఖ)** అధి కార కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికలు ప్రతి ష్టాత్మకంగా కానున్నా యి.టిపిసిసి అధ్యక్షులు నిజామాబాద్ జిల్లా వాసి కావడంతో ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్నా యి. టీపీసీసీ అధ్యక్షు లుగా బాధ్యతలు తీసు కున్న తర్వాత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ఆయన నాయకత్వ సామర్థ్యానికి అగ్ని పరీక్షగా మారనున్నాయి. రాష్ట్రం విడిపోకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దిగవంగత నేత టీపిసిసి చీఫ్ రాజకీయ గురువు అయిన ధర్మపురి శ్రీనివాస్ వరుసగా రెండు పర్యాలు పిసిసి చీఫ్ గా ఉన్నారు.ఆయన హాయంలోనే జరిగిన రెండు సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో విజయ కేతనం ఎగరవేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో డిఎస్ కీలకపాత్ర పోషించారు.పిసిసి చీఫ్గా డిఎస్ రెండు పర్యాలు అందించిన ఘనవిజయం తో పార్టీ అధికారంలోకి వచ్చింది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన రాజకీయ అనుభవం ప్రతిపక్షాల ఎత్తులను చిత్తు చేసే చౌతుర్యం ఏ మేరకు పని చేస్తుందో వేచి చూడాల్సిందేనని అభిప్రాయాలు సార్వత్రా వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో చాలా వాటిని నెరవేర్చినప్పటికీ పూర్తిస్థాయిలో నిరవేర్చలేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా ఇచ్చే నగదుతో పాటు తులం బంగారం అప్పటి ఎన్నికలు హామీ ఇచ్చారు ఆ హామీ ఇప్పటికీ నెరవేర్చలేదు. విద్యార్థినీలకు స్కూటీలు మహిళలకు నెలకు రెండు వేల పింఛన్ నిరుద్యోగ భృతి వంటి చాలా హామీలు అలాగే మిగిలిపోయాయి 500 రూపాయలకే వంట గ్యాస్ స్కీం లో కూడా చాలామందికి సబ్సిడీ రావడం లేదు.దీంతో ఈ పథకం కూడా పేరుకే అమల్లో ఉందని, కేవలం 47 రూపాయలు మాత్రమే సబ్సిడీ లభిస్తుందని,జనాల్లో వ్యతిరేకత ఉంది.ఈ వ్యతిరేకతను ఎలా అధిగమిస్తార నేది వేచి చూడాల్సి ఉంది.

## చండియాగంలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి,సెప్టెంబర్30(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలం కన్నాళ గ్రామంలో బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చండియాగంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఆయన అక్కడి ప్రజల కోసం ప్రత్యేక పూజలతో చండియాగాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు,సభ్యులు ఆయనకు అభినందన లు తెలిపారు.మండల ప్రజలకు తన సేవలను అందిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజల నుండి విశేష కృతజ్ఞతలు పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లేవి.?





**పత్తికుంట చెరువులో బతుకమ్మ నిమజ్జనాలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి..**

**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట చెరువులో బతుకమ్మ నిమజ్జనాలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. మంగళవారం ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వై. శ్రీధర్ మాట్లాడుతూ... రాజేంద్రనగర్ లోని పత్తికుంటలో వినాయక నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాలను తొలగించాలన్నారు. బతుకమ్మ వేడుకలు ప్రారంభమైనా సర్కిల్ అధికారులు మాత్రం నిమజ్జనం ఏర్పాట్లు చేయలేదని ఆరోపించారు. ఏర్పాట్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ,దుర్గామాత నిమజ్జనం కొరకు ముందుగానే అధికారులకు సూచనలు ఇచ్చారు. పత్తికుంట శుభ్రం చేయకపోవడం,దసరా నవరాత్రులు బతకమ్మ పండుగ వచ్చిన తర్వాత ప్రభుత్వం ప్రత్యేకంగా చెరువులు,కుంటలు శుభ్రపరచడానికి నిధులు మంజూరు చేసిన రాజేంద్రనగర్ స్కూల్లో మాత్రం వినాయక చవితి విగ్రహాలు కొలనులో వెళ్తే నల్లటి నీరు దుర్వాసన వస్తున్న వారం రోజుల నుండి అధికారులకు ఎన్నోసార్లు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు.చిన్న స్థానిక కాంట్రాక్టర్ వచ్చి హడావుడిగా కొలనులో నీళ్లు పైపైన తీస్తుండగా పూర్తిగా నీళ్లు తీసి కొలను శుభ్రం చేసిన తర్వాతనే మంచి నీరు నింపాలని చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వెంటనే కొలను శుభ్రం చేసి బతుకమ్మలు వేయడానికి, అమ్మవారి నిమజ్జనానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు కోరని సదానందం రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ కొండముని మల్లేష్ యాదవ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,ఎస్సీ మోర్చా డివిజన్ కార్యదర్శి కవిత సురేందర్ యాదయ్య శివకుమార్,తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**మహా చండీ అవతారంలో దుర్గమ్మ దర్శనం..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ సాయిబాబానగర్ డివిజన్లోని పలు కాలనీలలో దుర్గామాత అమ్మవారి దేవాలయంలో 9వ రోజు శ్రీదుర్గాదేవి మహాచండీ అలంకరణ రూపంలో అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు.అనంతరం చండీ హోమం అన్న ప్రసన్న కార్యక్రమం పూజలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలందరికీ దేవి శరన్నవరాత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మహా చండీ ఆలంకారం పూజ సాధకుని దుర్వ్యవస్థలు తొలగించి జీవితంలో సకల సౌభాగ్యాలు



ప్రసాదిస్తుందన్నారు. హిందూ సంప్రదాయంలో అత్యంత శక్తివంతమైన పవిత్రమైన మహా చండీ దేవి అలంకారం అని ఆలయ ధర్మకర్త తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకుపోతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు అడికే జనార్ధన్,రావుల భాస్కర్,డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్ మన్మోహన్ రెడ్డి సంతూ గౌడ్ రావుల రాజు తలారి చిన్న మధుసూదన్ రెడ్డి కిషన్ బాలకృష్ణ రమేష్ రెడ్డి,దత్తు కుమార్ ముదిరాజ్ సతీష్ శంకర్ రెడ్డి స్థానికులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద తాళ్లకుంట మరింత అభివృద్ధి

**ప్లాట్ల పేరుతో కబ్జాకు యత్నిస్తే సహించేది లేదు..**

**జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**జిహెచ్ఎంసి,హెచ్ఎండిఏ లేఔట్ అనుమతుల రికార్డులు పరిశీలిస్తామని హామీ..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్30(సూర్యరేఖ)**అత్తాపూర్ డివిజన్ లోని హైదర్ గూడ పెద్ద తాళ్లకుంట పార్కును ప్రణాళిక బద్ధంగా మరింత అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలు తీసుకోనున్నట్లు దక్షిణ మండలం జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.పార్కు స్థలంలో పురాతన లేఔట్ కు సబంధించి ప్లాట్లున్నట్లుగా చెబుతు కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన పెద్ద తాళ్లకుంటను సందర్శించారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.ఇదిలా ఉండగా స్థానికులు పెద్ద తాళ్లకుంటను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని జోనల్ కమీషనర్ కి ఫిర్యాదు చేశారు.పార్కు స్థలంలో తమ ప్లాట్లు ఉన్నాయంటూ కబ్జా యత్నం చేస్తున్నారని



అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో స్పందించిన జోనల్ కమీషనర్ పార్కు స్థలాన్ని కబ్జాచేస్తే సహించేదిలేదని,చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.అలాగే పాత లేఔట్లకు సంబంధించి జిహెచ్ఎంసి,హెచ్ఎండిఏ అనుమతుల రికార్డులు పరిశీలించనున్నట్లు తెలిపారు.పార్కులో వాకర్స్ తో పాటు ఆహ్లాదం కోసం వచ్చే ప్రజలకు కావలసిన సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులు అందరి పై ఉండాలి..

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని.. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు చేసే పూజలు ఫలించి భక్తులు కోరిన కోర్కెలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ తెలిపారు.మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్,వాంబేకాలనీ,ఉడంగడ్డ, బాబుల్ రెడ్డినగర్,బృందావన్ కాలనీ,వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలు ఏర్పాటు చేసిన భవానీల పిలుపుమేరకు అమ్మవారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వాహక కమిటీతో పాటు భక్తులు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ...తొమ్మిది రోజుల పాటు నియమ నిష్ఠలతో జరుపుకునే దేవీ నవరాత్రులు అంతా ప్రశాంత వాతావరణంలో మరింత ఐక్యతతో జరుపుకోవాలని సూచించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండ రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్,ఇర్లపల్లి ప్రవీణ్,జి. రాజు సునీల్, జగన్ భాస్కర్,బాలరాజ్,దయానంద్,లోకేష్,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యమ్మ కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్30(సూర్యరేఖ)** కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరకు చేర్చి ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని మాణిక్యమ్మ కాలనీవాసులు అన్నారు.బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ,పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనుబంధాలను కలుపుతూ సంప్రదాయాలను నేర్పించే పండుగ రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలో మహిళలు అందరు సంతోషంతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో మంజుల పత్యర సువర్ణ చాకలి సువర్ణ వసవి పవిత్ర సంధ్యా అరుణ లవణ్య లక్ష్మి అనపుర్ణ,సెరిశ,కీర్తన పత్యర శిరీష మానస శృతి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బడంగ్ పేట్ మాజీ మేయర్..



**జల్ పల్లి,సెప్టెంబర్30(సూర్యరేఖ)** మహేశ్వరం నియోజకవర్గం,జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామకాలనీలో దుర్గామాత పూజలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సిరిగని సాయి,గిరి ముదిరాజ్, కాలనివాసులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం కోసం జొమాటో సరికొత్త ఫీచర్

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో సోమవారం కొత్త ఫీచర్‌ను ప్రారంభించింది. కస్టమర్లు ఆర్డర్ చేసే సమయంలో పోషకాలతో ఉన్న ఆహారం ఎంచుకునేందుకు వీలుగా 'హెల్తీమోడ్' అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది.ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు ఆర్డర్ చేసే ఫుడ్‌లోని పోషక విలువలకు సంబంధించిన రేటింగ్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. వంటకాలకు ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, సూక్ష్మపోషకాల ఆధారంగా లో నుంచి సూపర్ వరకు ఆరోగ్యకరమైన స్కోరు ఉంటుంది. జొమాటో యాప్ ప్రకారం, ప్రోటీన్ సాంద్రత, పదార్థాల నాణ్యత, వంట పద్ధతి, కార్బోహైడ్రేట్ నాణ్యత, ఇతర అంశాల ఆధారంగా స్కోరు ఉంటుంది. జొమాటో పేరెంట్ ఎటర్నల్ సీఈఓ దీపిందర్ గోయల్ దీని గురించి మాట్లాడుతూ.. కస్టమర్లు ఫుడ్ ఆర్డర్ చేసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేశాం. కానీ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం అందించేందుకు ఇప్పటిదాకా సరైన అవకాశం లేదు. ఈ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే హెల్తీమోడ్ ఫీచర్ ప్రారంభించాం.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**



**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమేనని,రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు .ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పొలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మెహన్ జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ



**పెద్దపల్లి :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధార ణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జి ల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయ ని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీ ణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించా లని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘ నలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పో లింగ్ కేంద్రాల ను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణ కు అవసర మైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజే షన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామి నేషన్ల స్క్రూటినీ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహ న కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాల ని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాల ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ×డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ ఓ పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్ర శాంతంగా ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధురవనం దోపిడీ

**నల్గోండ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తెరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంత ల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తెరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమీషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది.



## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నాయని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383 సంప్రదించాలని కోరారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**

**బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమిషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్కులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సలు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు. మిగతా హోర్డింగ్స్ కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆయనే స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్ ను తొలగించాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల వలన ఆయనకు జీవనాధారమైన ఆదాయం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి.అతని కుటుంబసభ్యులు తో కొన్ని రోజుల నుంచి నాకు గుండె దడగా ఉంది ఎం అవుతుంది అర్థం అవట్లేదు అని అతని బాధ చెప్పుకోవటం జరిగింది.ఈ ఒత్తిడితో ఆయనకు రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి, 18-09-2025న హయత్ నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో వవ నెల 20 న కన్నుమూశారు.ఈ ఘటన ప్రభుత్వ నిర్ణయాల వల్ల నేరుగా జరిగిన దురదృష్టకర పరిణామంగా నిలిచింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరపున నరసింహ గారి కుటుంబ సభ్యుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికి ఆర్థిక సహాయంగా ?4,00,000/- ఫిక్స్డ్ డిపాజిట్,లక్ష రూపాయల నగదును కుటుంబ సబ్యులకు అందజేశారు. నరసింహకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మకు ఘన స్వాగతం


**హైదరాబాద్ :** ఆసియా కప్ ఫైనల్లో అద్భుత ప్రతిభ కనబరిచి టీమిండియాకు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం తెలిపింది.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఈ రోజు శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడాశాఖ తరపున తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి గారు, ఎండి సోనీ బాలాదేవి గారు తిలక్ వర్మను సత్కరించారు.పాకిస్తాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి, తెలంగాణకే కాకుండా దేశానికి కీర్తి తెచ్చిన తిలక్ వర్మను శివసేనారెడ్డి గారు అభినందించారు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించిన తిలక్ వర్మ ప్రదర్శన యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారని శివసేనారెడ్డి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ, పోలీస్ శాఖ, ప్రోటోకాల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా

## పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించి మంగళవారంనాడు పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సి.ఎస్.బి. లో ఎస్సైగా పనిచేసిన ఆర్.రవీందర్ రెడ్డి (42 సంవత్సరాలు), టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో లో ఏఎస్సైగా పనిచేస్తున్న ఎన్. భాస్కరచారి (42 సంవత్సరాలు), కరీంనగర్ రూరల్ పిఎస్ లో హెడ్ కానిస్టేబుల్ గా కె.వెంకటేశ్వర్లు పనిచేస్తున్న (35 సంవత్సరాలు) లు ఉన్నారు. వీరంతా తమ ఉద్యోగ జీవితంలో పోలీసు శాఖకు అంకితభావంతో సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.అనంతరం, పోలీస్ కమిషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్(సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రశాంత్ వర్మ సినిమా.. శుక్రాచార్యుడిగా ప్రముఖ నటుడు

'హనుమాన్' సినిమా తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. అయితే, ఇదే చిత్రంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో అధీర, మహాకాళి మూవీస్ కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మహాకాళి చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇచ్చారు. శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్న నటించనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మహాకాళి సినిమాని చాలారోజుల క్రితమే ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రశాంత్ వర్మ స్టోరీ మాత్రమే అందిస్తున్నారు. దర్శకురాలు పూజ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రీసెంట్‌గా వచ్చిన ఛావా సినిమాలో ఔరంగజేబు పాత్రలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇండియాలోనే తొలి లేడీ సూపర్ హీరో మూవీగా మహాకాళి రానుందని ప్రచారం జరుగుతుంది.



# కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!

కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది.

# 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు.విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.






# ఆ సీన్లు కట్.. మళ్లీ ఓటీటీలోకి నయనతార వివాదాస్పద సినిమా అన్నపూరణి..!

లేడీ సూపర్ స్టార్ నయనతార టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం అన్నపూరణి నయనతార 75వ ప్రాజెక్టుగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ డైరెక్ట్ (డెబ్యూ) చేశాడు. సనాతన బ్రాహ్మణ అమ్మాయి అయిన అన్నపూరణి తన ఇంటి నుండి బయటకు వెళ్లి దేశంలోనే అతిపెద్ద, ఉత్తమ చెఫ్ కావాలని బలంగా కోరుకుంటుంది.

అన్నపూరణి తన కలలను సాధించడానికి ఎలా ముందుకు వస్తుందనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ గతేడాది ఈ సినిమాను తొలగించింది. నయనతార క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ మూవీ మళ్లీ ఓటీటీలోకి రీఎంట్రీ ఇచ్చింది. రేపటి నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే కేవలం హిందీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది.

గతంలో వివాదానికి కారణమైన సన్నివేశాలను మేకర్స్ తొలగించారు. ఈ నేపథ్యంలో మూవీ రన్‌టైం 10 నిమిషాలు తగ్గింది. అన్నపూరణి 2 గంటల 15 నిమిషాల టైంతో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుందన్నమాట. ఈ సినిమా చుట్టూ వివాదం నెలకొని ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. మరి ఇన్నాళ్లకు తిరిగి ఓటీటీలోకి వస్తున్న నయనతార సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. జియో స్టూడియోస్, నాడ్ స్టూడియోస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్లపై జతిన్ సేతి, ఆర్ రవిచంద్రన్ సంయుక్తంగా నిర్మించారు. జై, సత్యరాజ్, కేఎస్ రవికుమార్, రెడిన్ కింగ్‌స్లే, అచ్యుత్ కుమార్, కుమారి సచు, రేణుక, కార్తీక్ కుమార్, సురేశ్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు. ఎస్ థమన్ సంగీతం అందించాడు.

# 'మ్యాంగో పచ్చ' సినిమా టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్

కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టా( కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,